## ఖరీఫ్ పంటల కోత సమయములో ప్రత్తి పంట అంచనా ధరలు 2017-18

శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల , తిరుపతి, ఇన్స్టిట్యూట్ అఫ్ అగ్రిభిజినెస్ మేనేజెమేంట్ వారి ఆధ్వరయములో నడుస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ (అమిక్) ప్రత్తి పంట అంచనా ధరలు విడుదల చేచారు దీని ప్రకారం.

## ప్రత్తి ధరలు రాభోవు మూడు నెలల్లో కనీస మద్దతు ధరకు దగ్గరగా (రూ. 4300) ఉండవచ్చు

భారతదేశములో ప్రస్తుత సంవత్సరము 2017-18 లో ప్రత్తి ఉత్పత్తి ( కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) అంచనా ప్రకారం దాదాపుగా 375 లక్షల బేల్స్. ఇది గత సంవత్సరముతో పోలిస్తే ( 2016-17) 37.75 లక్షల బేల్స్ ఎక్కువగా ఉంది. దీని విస్తీరణం గత సంవత్సరము కన్నా 19 శాతం ఎక్కువగా ఉన్నది. ఈ సంవత్సరములో ఉత్పత్తి ఎక్కువగా ఉండటముతో ప్రత్తి ధరలపై ప్రభావం చూపుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని వరంగల్ మార్కెట్లోని గత 17 సంవత్సరములు మోడల్ ధరలు తీసుకొని ఆర్థిక విశ్లేషణ మరియు మార్కెట్ సర్వే ప్రకారం ప్రత్తి ధర క్వింటాలుకు కనీస మద్దత దరకు దగ్గరగా రాభోవు మూడు నెలల్లో (జనవరి 2018 వరకు) సరాసరి రూ. 4300/- వరకు ఉండవచ్చునని అంచనా వేసారు. ఫిబ్రవరి నుండి ధరలు ఆశాజనకముగా ఉండే అవకాశము కలదు.